జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 2 | మే | 2026 ◆ పేజీలు : 7

# విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే మానసిక ఒత్తిడి తగ్గుతుంది

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి** విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా వారికి నచ్చిన క్రీడలలో పాల్గొంటే శారీరకంగా మానసికంగా ఒత్తిడికి గురికాకుండా మనసు ప్రశాంతంగా

మిగతా 2 లో...









# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 01,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పక్కడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపు, ప్రభుత్వ పథకాల వినియోగాన్ని విస్తరించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 4వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేల నమూనాల సేకరణ చేపట్టి, వాటిని పరీక్షించి రైతులకు వారి భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకునేందుకు మార్గదర్శకాలు అందించాలని

మిగతా 2 లో...

# సీఆర్‌పీఎఫ్ వైద్య శిబిరం

- గ్రామస్తులకు ఉచిత మందుల పంపిణీ



**చర్ల, మే 01:(ప్రజాజ్యోతి):** సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా సీఆర్‌పీఎఫ్ 218 బెటాలియన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి గ్రామస్థులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఛత్తీస్‌గఢ్) సెక్టర్ శ్రీ శాలిన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (కొంటా రేంజ్) శ్రీ రాజేష్ పాండే

మిగతా 2 లో...

# ఉజ్వల భవిష్యత్తుకు బాల భరోసా వరం

- లోపాల గుర్తింపు నుంచి చికిత్స వరకు పూర్తి భరోసా
- బేటీ బచావోలో భాగంగా జన్మోత్సవ్ కిట్ల పంపిణీ

## జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రజాజ్యోతి)** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి బాల భరోసా కార్యక్రమం ఒక వరంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. స్థానిక రామవరం మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల భరోసా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించవచ్చన్నారు. ముఖ్యంగా సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి న్యూరో డెవలప్‌మెంట్ సమస్యలు, శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యాన్ని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించవచ్చని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు

మిగతా 2 లో...

## ఉజ్వల భవిష్యత్తుకు బాల భరోసా వరం: జిల్లా కలెక్టర్ అంకిత్





(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి చిన్నారి శారీరక, మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలోని 2061 అంగన్వాడి కేంద్రాల్లో నమోదైన సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు సుమారు 60 వేల మంది చిన్నారుల వివరాలను న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. 42 ప్రశ్నల ఆధారంగా ఆన్‌లైన్‌లో డేటా సేకరించి అభివృద్ధిలో వెనుకబాటుతనం, న్యూరో డెవలప్‌మెంట్ మరియు శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించామని చెప్పారు. అలాంటి చిన్నారులకు జిల్లా స్థాయిలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సూచించిన తేదీల్లో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, వైద్యసిబ్బంది సమన్వయంతో చిన్నారుల సంపూర్ణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సేవలను పరిశీలించి సిబ్బందికి సూచనలు జారీ చేశారు. అనంతరం బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడ శిశువులకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ వైద్యులు, జిల్లా స్థాయి ఆర్బీఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ వైద్య శిబిరం



(మొదటి పేజీ తరువాయి...)

మార్గదర్శకత్వంలో, 218 బెటాలియన్ కమాండెంట్ శ్రీ మహ్మద్ ఖలీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. 218 బెటాలియన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. రాజన్ కుమార్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. బీజాపూర్ జిల్లా పమేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెకలార్ గ్రామం మోర్యా పారాలో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా సుమారు 100 మంది గ్రామస్థులు లబ్ధి పొందారు. వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. వైద్య బృందం సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన వైద్య సలహాలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసింది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. చర్మవ్యాధులు, బాలల వ్యాధులు, ఎముకల సమస్యలపై ప్రత్యేకంగా చికిత్స అందించారు. అదనంగా 'టిబి ముక్త్ భారత్ అభియాన్ 2026' కార్యక్రమం నిర్వహించి టిబి వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో అసిస్టెంట్ కమాండెంట్ సునీల్ కుమార్, ఇన్‌స్పెక్టర్ దీపక్ తామర్ నాయకత్వంలోని ఎఫ్/218 బెటాలియన్ కీలక పాత్ర పోషించింది.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

రైతు నమోదు చేపట్టాలని తెలిపారు. 5వ తేదీన ఉద్యాన పంటల ప్రోత్సాహం, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని, విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి సాధించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు ,6వ తేదీన రైతులకు తక్షణ, దీర్ఘకాలిక పంట రుణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు, కనీస మద్దతు ధర విధానం, మార్కెట్ కమిటీ వినియోగంపై రైతులకు వివరించాలని, 7వ తేదీన ఆధునిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంపై రైతులకు వివరించి, సౌర శక్తి వినియోగంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. 8వ తేదీన పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో పశువుల జాతి మెరుగుదల, చేపల ఉత్పత్తి పెంపు, వేసవి కాలంలో పశువుల సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, 9వ తేదీన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, పొదల తొలగింపు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు, రాబోయే సీజన్‌లో ధాన్యం ఉత్పత్తి అంచనా సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా ప్రభుత్వం 90 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగగా, ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కింద రైతులకు 581 కోట్ల 72 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని ,ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ యంత్రాల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని రైస్ మిల్లుల సామర్థ్యం, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితులపై సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సమీకరణను మరింత బలోపేతం చేయాలని, పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ చేపట్టి, లక్ష్య సాధన దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన అన్ని క్రియాశీల కూలీలకు ఉపాధి కల్పించడం, ప్రతి నివాస ప్రాంతంలో పనులు ప్రారంభించడం, వేసవి దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని ,,ప్రతి గ్రామ పంచాయతీ పనుల జాబితాలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని . కూలీల హాజరు, పనితీరు మెరుగుపర్చడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్ సమక్షంలో క్రియాశీల కూలీలతో సమావేశాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలై, గ్రామీణ కూలీలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు తాగు నీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం జనగణన అధికారి భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ జనగణన -2027లో భాగంగా మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గడన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, 95 శాతం కేటాయించిన ప్రకారంగా అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యువత స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని, టామ్ టామ్, దినపత్రికలు, ఛానల్ ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 33 ప్రశ్నలకు సరైన సమాధానం అందించాలని, స్వీయ గణన ప్రక్రియ అనంతరం వచ్చిన సంఖ్యను భద్రపరచుకుని గణన అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పంట ఉత్పత్తులు, ధాన్యం కొనుగోలు, విభిన్న పంటల సాగు, ఆదాయ అభివృద్ధి అంశాలపై రైతులకు వివరించి అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేసి రైతుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో తగు చర్యలు చేపడతామని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారుల సమన్వయంతో జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే మానసిక ఒత్తిడి తగ్గుతుంది

(మొదటి పేజీ తరువాయి...)





ఉండటమే కాక మెదడు చురుకుగా పనిచేసి జ్ఞాపక శక్తి తమ ఆధీనంలో ఉంటుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు ఉదయం ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన విద్యార్థులకు క్రీడల సమ్మర్ కోచింగ్ లో భాగంగా లాన్ టెన్నిస్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు వివిధ క్రీడలతోపాటు ప్రత్యేకంగా లాన్ టెన్నిస్ క్రీడల్లో మెలకువలు నేర్పించుటకు ఇటువంటి క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. లాన్ టెన్నిస్ క్రీడలకు సంబంధించిన మెలకువలు సంబంధిత పిడి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియజేసి వారితో కలిసి ప్రాక్టికల్గా క్రీడలలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. సంబంధిత పీడీలు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు వారికి నచ్చిన క్రీడలతో పాటు తప్పనిసరిగా లాన్ టెన్నిస్ క్రీడలలో విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని వారి చేత ప్రతిరోజు సాధన చేయించాలని అన్నారు. విద్యార్థులు కోచులు, పిడీలు లాన్ టెన్నిస్ క్రీడలకు సంబంధించిన మెలకువలు ప్రాక్టికల్గా తెలియజేస్తున్నప్పుడు శ్రద్ధగా చూసి వారు చెప్పిన విధంగా క్రీడలలో పాల్గొంటే లాన్ టెన్నిస్ క్రీడలలో నిష్ణాతులు అయ్యి జాతీయ అంతర్జాతీయ క్రీడలలో కూడా పాల్గొని పథకాలు సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, పిడి వసంత్, కోచ్ అన్నం వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక ఐక్యత గర్జనతో రాజాపురం మార్మోగింది

- ఎర్రజెండాల మధ్య ఘనంగా మేడే వేడుకలు
- స్థానిక ప్రజలు, కార్మికుల విస్తృత భాగ స్వామ్యం





**అన్నపురెడ్డిపల్లి, మే 1, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి,రాజాపురం గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలు ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలిచే ఈ సందర్భంగా గ్రామం మొత్తం ఎర్రజెండాలతో కళకళలాడింది.ఉదయం స్థానిక కార్మిక సంఘాల నాయకులు జెండా ఆవిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్మిక హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ నినాదాలతో గ్రామం మార్మోగింది.ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ మేడే చరిత్రను వివరించారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని సమయం కోసం కార్మికులు చేసిన పోరాటమే మేడే ఆవిర్భావానికి నాంది పలికిందని గుర్తుచేశారు. కార్మికుల శ్రమే సమాజ ప్రగతికి పునాది అని, వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.తదుపరి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామానికి చెందిన రైతులు, కూలీలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “కార్మిక ఐక్యతే శక్తి”, “శ్రమకు గౌరవం – కార్మికునికి న్యాయం” వంటి నినాదాలతో ఊరంతా ఉత్సాహంగా మారింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు మాట్లాడుతూ, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని, కనీస వేతనాలు, భద్రతా హామీలు, స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం లభించే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కనీస వేతనాల అమలు, కార్మికులకు భద్రతా హామీలు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. గ్రామ స్థాయిలో కార్మిక సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.రాజాపురంలో జరిగిన ఈ మేడే సంబరాలు కార్మికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా ఐక్యతకు నాంది పలికినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.

## చికాగో పోరాట ఫలితమే నేటి హక్కులు



**చర్ల, మే01:(ప్రజా జ్యోతి ):** శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చర్ల మండల వ్యాప్తంగా 141వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్మిక సంఘాలు, శ్రామికులు భారీ ప్రదర్శనలు చేపట్టి ఎర్రజెండాను వాడవాడలో రెపరెపలాడించారు.మండలంలోని కుదునూరు, బోటుగూడెం, వీరాపురం, కుర్నపల్లి, ఎర్రబోరు, రామచంద్రపురం, బత్తినపల్లి, బట్టిగూడెం, తిప్పాపురం, పెదమిసిలేరు, నాయకకొత్తూరు, బెస్తకొత్తూరు, సత్యనారాయణపురం, రజబలి కాలనీ, కలివేరు, తెగడ, చిన్నముసిలేరు, క్రాంతిపురం, వెంకటచెరువు, కందిపాడు తదితర గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు.అనంతరం చర్ల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు ఎగరవేశారు. బస్టాండ్ వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, అంబేద్కర్ సెంటర్ లో పూజారి రాజు, మెయిన్ సెంటర్ లో ఎస్.కె కాజా పాషా జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ చరిత్రను మార్చిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. అణచివేతను ఎదిరించి శ్రమశక్తి విలువను ప్రపంచానికి చాటిచెప్పిన రోజు మేడే అని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికుల మధ్య చీలికలు తెచ్చే శక్తులపై అప్రమత్తంగా ఉండి సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాపాడేందుకు శ్రామిక వర్గం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప. పోతయ్య. సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గుంజు మాల్యాద్రి సాయిల తిరుపతిరావు నంబూరు నాగేశ్వరరావు అనిల్ రాజేష్ వెంకట్రావు రాజు సత్యనారాయణ ఉప్పులూరి రాంబాబు వాసం నాగేశ్వరరావు. హమాలి వర్కర్ యూ నియర్ నాయకులు. ఎస్.కె కాజా. పూజారి రాజు ఆదినారాయణ రవి. తదితరులు అలాగే పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాగా ఆదినారాయణ .భూషణం. శివ. తదితరులు. మరియు. సిపిఐ నాయకులు నాని పెళ్లి భద్రం మల్లం.నాగేశ్వరరావు. పాలంచ రామారావు పాలెం సత్యనారాయణ నూప.తిరుపతిరావు. తిప్పాపురం సర్పంచ్ సునీత. రాము. ఉప సర్పంచ్ కల్లూరి సీతారాములు. సుక్కయ్య. దుర్గారావు. సోడి సీతారాములు. వెంకటేష్. కోడి రెక్కల రాజారావు. ఉప్పులూరి నాగరాజు. తాటి చుక్కయ్య. మడివి దేవయ్య. మడివి సుక్కయ్య. పోడియం ఇరమయ్య. సభక ఎర్రయ్య. సోడి కన్నయ్య. సోడి లక్ష్మయ్య. గాయం సీతారావమ్మ. కాకర్లను సూర్య. లక్ష్మి. కుర్నపల్లి సర్పంచ్. శ్యామల తిరుపతిరావు. ఉపసర్పంచ్. మడవి శ్రీనివాసరావు. మడకం సుక్కయ్య. మడకం వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం

- సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు




**చర్ల,మే 01(ప్రజా జ్యోతి ):** శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చర్ల మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు తెలిపారు.చర్ల మండలంలోని స్థానిక బీఎస్ రామయ్య భవన్ వద్ద పార్టీ జెండాను మచ్చా రామారావు ఆవిష్కరించారు. అనంతరం బందెల చంటి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మేడే ప్రపంచవ్యాప్తంగా కార్మిక కర్షక పోరాటాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. అనేకమంది అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా ఆవిర్భవించిందని చెప్పారు.పేదల కష్టాలు తీరాలని, సమానత్వం వర్ధిల్లాలని, ఎర్రజెండా రాజ్యం రావాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు చేపడుతున్న పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.మండలంలోని విజయ్ కాలనీ, సాయి కాలనీ, చిన్నమిడిసిలేరు, సత్యనారాయణపురం, ఆర్ కొత్తగూడెం, సుబ్బంపేట, కొత్తపల్లి తదితర గ్రామాల్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు నిర్వహించి సభలు, సమావేశాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరినాథ వర్మ, పొదుపుగంటి సమ్మక్క, వరలక్ష్మి, షారోని తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ జీవులకు స్ఫూర్తి మే" డే "

- ఘనంగా మే" డే" దినోత్సవాన్ని జరుపుకున్న కార్మిక లోకం



**అశ్వారావుపేట, మే 01, ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే "డే"ను అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో కార్మిక సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన రహదారులలో పలు కార్మిక సంఘాలు ర్యాలీలు నిర్వహించిన కార్మిక సంఘాల నాయకులు కార్మిక హక్కుల పరిరక్షణ, సంక్షేమం, కనీస వేతనాల అమలు, పని గంటల నియంత్రణ, భద్రతా ప్రమాణాల పెంపు వంటి అంశాలను వివరించారు. కార్మికుల కష్టానికి గౌరవం ఇవ్వాలని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ చర్యలు చేపట్టాలని వారు కోరారు. సమాజ అభివృద్ధిలో శ్రమజీవుల పాత్ర ఎంతో కీలకమని, వారి గుర్తుకే విషయంలో ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలన్నారు. పలు సంఘాల ప్రతినిధులు, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఘన మేడే వేడుకలు



**కొత్తగూడెం, మే 1 ( ప్రజాజ్యోతి )** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నర్సరీ, బంగ్లోస్, ట్రాన్స్పోర్ట్, హెడ్ ఆఫీస్ తదితర పని ప్రదేశాల్లో ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మేడే అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల నిర్ణయంలో ఆలస్యం చేయడం సరికాదని, వెంటనే జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరిస్తోందని ఆరోపిస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం పోరాటాల ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి ఎస్వి రమణమూర్తి, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ రాము, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ సెక్రటరీ యర్రగాని కృష్ణయ్య, నాయకులు ఎం చంద్రశేఖర్, జై మధు కుమార్, కృష్ణకుమారి, రాము, చ శ్రీను, రంజిత్, చుక్కయ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు, రాజేష్, సుజాత, అనసూర్య, శివ, సుశీల, శ్రీను, వినోదు, సరోజ, రంజిత్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం



**చర్ల, మే 02:(ప్రజా జ్యోతి )** :చర్ల మండలంలోని ఏదిరా గుట్టల వద్ద కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం మధ్యాహ్నం 12:37 గంటలకు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.స్వామివారికి ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ సమీపంలోని గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.గుట్ట ప్రాంతంలో చెట్ల నీడన, కాషాయ తోరణాలతో అలంకరించిన మండపంలో జరిగిన ఈ వేడుక భక్తిభావాన్ని పంచింది.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దుకు ఉద్యమం ఉధృతం చేయాలి: బి. మధు



**కొత్తగూడెం, మే 1 ( ప్రజాజ్యోతి )**నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయించేందుకు మేడే స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లను అమలు చేస్తూ కార్మికుల హక్కులను హరించిందని ఆయన విమర్శించారు. శుక్రవారం మేడే సందర్భంగా పట్టణ వ్యాప్తంగా నిర్వహించిన 140వ కార్మిక దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. మేడే చరిత్రలో ఇంత నిర్బంధ వాతావరణం ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. కార్మికులు స్వేచ్ఛగా తమ దినోత్సవాన్ని జరుపుకునే హక్కును కూడా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. చికాగోలో ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించిన హక్కులను ఇప్పుడు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచి 12 గంటల పని విధానాన్ని ప్రోత్సహించడం కార్మిక వ్యతిరేక చర్య అని మండిపడ్డారు. కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయకుండా మతం పేరుతో విభజిస్తూ వారి హక్కులను దూరం చేస్తున్నారని విమర్శించారు. యూనియన్లను బలహీనపరచి శ్రమ దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మద్దతు తెలపడం దురదృష్టకరమన్నారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. హక్కులను కోల్పోతే కార్మిక తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశానికి సీఐటీయూ పట్టణ కన్వీనర్ భూక్య రమేష్ అధ్యక్షత వహించగా వివిధ కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక నాయకుడు యారం పిచ్చిరెడ్డికి 'శ్రమశక్తి పురస్కారం'

- మంత్రి వివేక్ చేతుల మీదుగా ప్రధానం!
- కార్మికుల శ్రేయస్సు కోసం చేస్తున్న పోరాటానికి దక్కిన అరుదైన గుర్తింపు

**బూర్గంపహాడ్,మే1(ప్రజా జ్యోతి):**ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సారపాక ఐటీసీ పిఎస్పిడి ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యులు యారం పిచ్చిరెడ్డికి అత్యున్నత పురస్కారం వరించింది. కార్మిక వర్గం కోసం ఆయన చేస్తున్న నిరంతర సేవలను గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మకమైన "శ్రమశక్తి పురస్కారం" ప్రకటించింది. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గెడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా పిచ్చి రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దశాబ్దాలుగా ఐటీసీ కార్మికుల గొంతుకగా మారి, వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో రాజీలేని పోరాటం చేస్తున్నందుకు గాను ప్రభుత్వం ఈ అవార్డుకు ఆయన్ని ఎంపిక చేసింది. ముఖ్యంగా వేతన ఒప్పందాలు, కార్మికుల సంక్షేమ పథకాల అమలులో ఆయన పోషిస్తున్న పాత్రతో ఈ అవార్డు అందుకున్నారు. పురస్కారం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఈ రోజు నా జీవితంలో అత్యంత గొప్ప క్షణం. ఈ 'శ్రమ శక్తి అవార్డు' కేవలం నాకు మాత్రమే కాదు, నాతో నడిచిన ప్రతి కార్మికుడికి దక్కిన గుర్తింపు. మీ అందరి సహకారంతోనే ఇది సాధ్యమైందని, నా ప్రాణం ఉన్నంత వరకు కార్మిక శ్రేయస్సు కోసమే పని చేస్తానని, నన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రమశక్తి పురస్కారం అందుకున్న యారం పిచ్చి రెడ్డికి ఐఎన్టీయూసీ నాయకులు, ఐటీసీ కార్మికులు, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యవేక్షణలో సమగ్ర నిర్వహణ
- మే 1 నుంచి 6 వరకు మహోత్సవాలు – శనివారం నుంచి ప్రధాన కార్యక్రమాలు
- మే 5న చిన్న జీయర్ స్వామి ప్రవచనం ప్రధాన ఆకర్షణ
- మే 6న మహాకుంభ సంప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ఠ







**అన్నపురెడ్డిపల్లి, మే 1, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మే 1 నుంచి మే 6 వరకు జరుగుతున్న మహా కుంభాభిషేక మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశారు. శనివారం నుంచి ప్రధాన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నారు.శుక్రవారం ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటి పై శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జెండాలు ఎగురుతూ, మామిడి తోరణాలతో ఇళ్లన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గ్రామం మొత్తం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది.శుక్రవారం ప్రతిష్టా మూర్తుల గ్రామోత్సవం నిర్వహించగా, సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు.సాయంత్రం 7:00 గంటల నుంచి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. రథయాత్రగా సాగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులు కొబ్బరికాయలు, పూలు సమర్పిస్తూ, నీళ్లు పోస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఊరంతా భక్తి నినాదాలతో మార్మోగింది.శనివారం నుంచి జరిగే కార్యక్రమాలకు భక్తులు విస్తృతంగా హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో అన్ని సౌకర్యాలు సిద్ధం చేశారు.అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లాకావత్తు లక్ష్మి , ఉప సర్పంచ్ మారగాని అశోక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు సమర్థవంతంగా జరిగేలా సిబ్బందిని ఏర్పాటు చేసి, ఆలయానికి అవసరమైన సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. మే 3న ఉదయం 11 గంటలకు తులసి దళాలతో సహస్రనామార్చన జరగనుంది. మే 4న ఉదయం 11 గంటలకు కుంకుమార్చన నిర్వహించనున్నారు. మే 5న ఉదయం 11 గంటలకు మల్లె పూలతో సహస్రనామార్చన నిర్వహించనున్నారు.మే 5న ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చిన్న జీయర్ స్వామి పూర్ణకుంభ స్వాగతం ఘనంగా నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం జరిగే ఆయన ప్రవచనం ఈ మహోత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. మే 6న ఉదయం 6 గంటల నుంచి మహాపూర్ణాహుతి కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మూల నక్షత్రం, మిథున లగ్నంలో ఉదయం 9 గంటల 43 నిమిషాలకు చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా మహాకుంభ సంప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ మహోత్సవాల నిర్వహణలో అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అసాధారణ చొరవ చూపుతున్నారు. గత పది రోజులుగా ఆయన స్వయంగా గ్రామంలోనే ఉండి ప్రతి ఏర్పాటును దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతి కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలిస్తూ, ప్రతి చిన్న విషయాన్నీ శ్రద్ధగా చూస్తున్నారు. ప్రతి కమిటీ పనితీరును సమన్వయం చేస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేస్తున్నారు. ఆయన కృషిపై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తూ కృతజ్ఞతా భావం వ్యక్తం చేస్తున్నారు.ఈ దేవస్థానంలో ఇదివరకు 2014 సంవత్సరంలో బ్రహ్మోత్సవాలతో పాటు మహా కుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించగా, ఈసారి మరింత భారీ స్థాయిలో మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. మే 6న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, కొండా సురేఖ పాల్గొనే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు.ఈ మహోత్సవాల నిర్వహణలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు ఈవో పాకాల వెంకటరమణ, కమిటీ సభ్యులు పర్స వెంకటేశ్వర్లు, బొంకూరి సురేష్, వనమా శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, బోడా పద్మ, శ్రీను తదితరులు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు, గ్రామ ప్రజలు, వివిధ కమిటీ సభ్యులు కార్యక్రమం విజయవంతం కావడానికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఆలయ సిబ్బందితో కలిసి అందరూ సమన్వయంతో పనిచేస్తూ మహోత్సవాలను విజయవంతం చేసే దిశగా కృషి చేస్తున్నారు.ఈ మహోత్సవాలు గ్రామానికి ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకురావడంతో పాటు భక్తుల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.





## మండల వ్యాప్తంగా ఘనంగా మే డే వేడుకలు

**బూర్గంపహాడ్,మే1 (ప్రజా జ్యోతి):**ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలో సీపీఎం పార్టీ, సీఐటీయూ ఆధ్వర్యంలో వేడుకలు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎర్రజెండాలను ఆవిష్కరించి కార్మిక లోకానికి సంఘీభావం ప్రకటించారు. ఈ వేడుకల్లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పాల్గొని ప్రసంగించారు. 140 ఏళ్ల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తం, చేసిన పోరాటాల ఫలితంగానే నేడు 8 గంటల పని దినం సాధ్యమైందని గుర్తు చేశారు. కానీ నేడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం ద్వారా కార్మికులను యజమానులకు బానిసలుగా మారుస్తున్నారని, పని భారాన్ని 12 గంటల వరకు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండలంలోని సారపాక, సుందరయ్య నగర్, బూర్గంపాడు, సోంపల్లి, బంజర, లక్ష్మీపురం, నకిరిపేట, టేకులచెరువు గ్రామాల్లో పార్టీ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, హక్కుల రక్షణ కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్.కె అబిదా, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, పాండవుల రామనాథం, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ, బోళ్ల శ్రీశైలం, నిమ్మల అప్పారావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో నూతన పోరాటాలకు సిద్ధం కావాలి

- ఎస్.కె సాబీర్ పాషా

**కొత్తగూడెం, మే 1 ( ప్రజాజ్యోతి )** చికాగో అమరవీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని, వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే ఉత్సవాలు శుక్రవారం సీపీఐ, ఏఐటీయూసీ, అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్లు, భవన నిర్మాణ క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన పోరాటం అజరామరమని గుర్తుచేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను హరిస్తోందని విమర్శించారు. ఈ కోడ్లు కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తుందని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొస్తున్న విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పని భద్రత, కనీస వేతనాల సాధన కోసం మేడే స్ఫూర్తితో మరో దశ పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 723 కేంద్రాల్లో మేడే వేడుకలు నిర్వహించి చికాగో అమరవీరులను స్మరించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్‌కే ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పొలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# చర్ల సర్పంచ్‌ల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

- సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా సోయం నాగలక్ష్మి



**చర్ల, మే 01:( ప్రజా జ్యోతి ):** చర్ల మండల సర్పంచ్‌ల సంఘం ఎన్నికలు స్థానికంగా ఏకగ్రీవంగా జరిగాయి. మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు సమావేశానికి హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉప్పరిగూడెం పంచాయతీ సర్పంచ్ శ్రీమతి సోయం నాగలక్ష్మిని సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జమ్ముల మురళి (తేగడ), శ్యామల సీత (చిన్న మునిలేరు), శ్యామల తిరుపతిరావు (కుర్నపల్లి) ఎన్నికయ్యారు. కార్యదర్శిగా తుర్రం రవికుమార్ (ఆర్. కొత్తగూడెం), కోశాధికారిగా కుంజ కమల (కుదునూరు) బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులందరూ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సోయం నాగలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల సమస్యల పరిష్కారం గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో సంఘం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడే అమరవీరుల స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం

- ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మేడే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి
- సుజాతనగర్ మెయిన్ సెంటర్లో ర్యాలీ,జెండా పతాకావిష్కరణ
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ






**సుజాతనగర్ ప్రజాజ్యోతి మే 1 :** మండల కేంద్రంలో మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన సుజాతనగర్ మైయిన్ సెంటర ర్యాలీ నిర్వహించి మేడే జెండా పతాకావిష్కరణ కార్యక్రమం సిఐటియు నాయకులు నర్రా శివరామకృష్ణ ఎగరవేశారు. అనంతరం సభ ఉద్దేశించి సి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ అమెరికా ప్రపంచ దేశాల మీద పెత్తనం చేస్తూ చమురు గ్యాస్ నిలువల పైన పెత్తనం చేస్తూ ప్రపంచ పోలీస్గా వ్యవహరిస్తుందని ఆయుధాలు అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని చూస్తుందని ప్రస్తుతం అమెరికా 38 లక్షల కోట్ల డాలర్లు అప్పులో ఉందని అప్పు తీర్చడం కోసం ఇరాన్ పైన యుద్ధం ప్రకటించి ఈ రోజున గ్యాస్, పెట్రోలు, డీజిల్ దొరకగా సామాన్య మానవుడు విలవిలాడుతున్నాడని ట్రంపు పాలన పిచ్చోడి చేతిలో రాయిలా గా మారిందని వెనిజులా అధ్యక్షుడు మధురను అకారణంగా అరెస్టు చేసి ఆయిలు నిక్షేపాల కోసం నియంతల ట్రంప్ ఎవరు ఇస్తున్నాడని మన భారతదేశానికి మిత్ర దేశమైన ఇరాన్ నుంచి ఆయిల్ గ్యాస్ సరఫరా చేస్తున్న ఇరాన్ కు మద్దతు నిలవకుండా పరోక్షంగా ట్రంప్ కు మోడీ సహకరిస్తున్నారని కమ్యూనిస్టు దేశమైన చైనా సహకారంతో ఇరాన్ ప్రజలు తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా అమెరికా ట్రంప్ విధానాలను తిప్పికొట్టారని ప్రపంచ శాంతి యుద్ధాలు వర్ధిల్లాలి. ప్రపంచ కార్మికుల ఏకం కండి అమెరికానే చికాగో నగరంలో అమరవీరుల స్ఫూర్తితో మోడీ మతోన్మాద కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే మేడే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాలని 21 డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పండగ ఏదైనా ఉందంటే అదే మేడే పండుగని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు కర్షకులు 8 ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్న రోజు మేడే అని మేడే పర్వదినాన మేడే కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కాట్రాల తిరుపతిరావు,గండమాల భాస్కర్,కొండె కృష్ణ,బచ్చలికూర శ్రీనివాస్,నల్లగొపు పుల్లయ్య వీర్ల మల్లేష్,వీర్ల సత్యం,ఉడుగుల శ్రీకాంత్,లిక్కి నాగరాజు,కున్సోత్ కిషన్,సిఐటియు సీనియర్ నాయకులు,చింతాల శ్రీనివాస రావు,మైనేని వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు కొమెరె రెడ్డి,చింతలపూడి సాయి కూమార్,సట్టు నర్సింహరావు,ఎస్ కే బాబా,మద్దెల ప్రసాద్,కేసుపాక శ్రీనివాస్,సిరిగిరి మురళి,పాండవుల సత్యనారాయణ,ఉగ్గం కోటేశ్వరరావు, తంబళ్ళ శ్రీను,పూణెం శంకర్,వీర్ల వసంత,వీర్ల పట్టాభి,గొలుసులు సురేష్, ధర్మరాజుల నర్సింహరావు సిరిగిరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం ఐక్య ఉద్యమాలే మార్గం

- మచ్చా వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం, మే 1 ( ప్రజాజ్యోతి )** మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు మరోసారి ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహించి, సీపీఎం కార్యాలయం వద్ద మేడే సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం 140 ఏళ్ల క్రితం కార్మికులు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల పేరుతో కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను హరించిందని విమర్శించారు. లేబర్ కోడ్లు కార్మికుల మెడకు ఉరితాళ్ల వంటివని వ్యాఖ్యానించారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం మాత్రమే లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకించిందని ఇతర రాష్ట్రాలు కేంద్ర విధానాలకు లోబడి పని గంటలు పెంచుతున్నాయని ఆరోపించారు. కార్మికులు తమ హక్కుల కోసం మరోసారి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు నందిపాటి రమేష్, జనుమాల నగేష్, సూరం ఐలయ్య, ఎస్. లక్ష్మి, ఆలేటి శ్రీను, కే హెచ్ ప్రసాద్, రాజారావు, వై. వెంకటేశ్వరరావు, ఎంఎస్ ప్రకాష్, సుదర్శన్, సమ్మయ్య, లింగయ్య, నాగకృష్ణ, దుర్గమ్మ, బాలకృష్ణ, రాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.

**మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలకు పిలుపు : లిక్కి బాలరాజు**

కార్మిక కర్షక ఐక్యతతో ఐక్య ఉద్యమాల ద్వారా లేబర్ కోడ్లను తిప్పికొట్టాలని సీపీఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పాత కొత్తగూడెం, హనుమాన్ బస్తీ, కొమరం భీం కాలనీ, ప్రగతి నగర్, కూలీ లైన్, మధుర బస్తీ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు చేసి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో సాధించిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో లేబర్ కోడ్లను అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పని గంటలను పెంచుతూ కార్మికులపై భారం మోపుతోందన్నారు. కార్మిక–కర్షక మైత్రితో ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధ్యమని ప్రజా మద్దతుతో ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్, ఆలేటి శ్రీను, నాగకృష్ణ, హరికృష్ణ, కే హెచ్ ప్రసాద్, ఎంఎస్ ప్రకాష్, రమేష్ బాబు, లింగయ్య, శైలజ, కొలీపాక వెంకటేశ్వర్లు, శివ, ముత్తేష్, సతీష్, సంధ్య, సంపత్, రాములు పాల్గొన్నారు.



# కార్మికులే దేశానికి వెన్నెముక

- రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు



**చర్ల, మే 01(ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులందరికీ రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, వారి శ్రమ లేకుండా సమాజం ముందుకు సాగలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కార్మికుడు దేశానికి వెన్నెముకలాంటివాడని, రైతు నుంచి కూలీ వరకు, పరిశ్రమల్లో పనిచేసే ప్రతి ఒక్కరి కష్టం దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని అన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. కార్మికులను చిన్నచూపు చూడకూడదని, వారి హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు సమాజం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మేడే రోజు కార్మికుల కృషిని స్మరించుకోవడమే కాకుండా, వారి హక్కులు, సంక్షేమంపై చర్చించే ముఖ్యమైన సందర్భంగా గుర్తించాలని అభిప్రాయపడ్డారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. చివరగా దేశాభివృద్ధికి తమ శ్రమతో తోడ్పడుతున్న ప్రతి కార్మికుడికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# మేడే సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్, హరీష్‌రావుతో బీఆర్ఎస్ యువ నాయకుల భేటీ



**పాల్వంచ, మే 01, ప్రజాజ్యోతి:** మేడే సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు వాసుమల్ల గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం, యువత పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిగాయి. పార్టీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, యువశక్తి పార్టీకి బలంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వాసుమల్ల గౌతమ్ తెలిపారు.

## సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**భద్రాచలం టౌన్, మే 1, ప్రజాజ్యోతి:**సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే రాజుపేట లో జెండా ఆవిష్కరణ జరగగా అనంతరం ఎంపీ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, భూపతి రావు కాలనీ, ముదిరాజ్ వీధి,,రామాలయం సెంటర్, సుభాష్ నగర్ తదితర ప్రాంతాలలో సీపీఎం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ అన్ని కార్మిక వాడలలో మేడే ఉత్సవాలను సిపిఎం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాలలో ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు బాగుంటేనే దేశం బాగుంటుందని కార్మికుల శ్రమతోనే దేశ పునాదులు నిర్మించబడతాయని అన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి , పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజా శ్రీను, ఉస్తెల జ్యోతి, జీవనజ్యోతి దనకొండ రాఘవయ్య చుక్క మాధవరావు ఎస్ అజయ్ కుమార్ చాట్ల శ్రీనివాసరావు భూపేంద్ర అంబోజీరత్నం కనక శ్రీ శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ వేణు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో ఎస్ఎస్‌సి ప్రతిభావంతుల విద్యార్థినులకు ఘన సన్మానం



**పినపాక,మే 01(ప్రజాజ్యోతి ):**పినపాక మండలంవెంకట్రావు పేట గ్రామానికి చెందిన విద్యార్థినులు 2025–2026 విద్యా సంవత్సరానికి గాను ఎస్ఎస్‌సి ఫలితాలలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా, గ్రామ సర్పంచ్ సింధూజ, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సింధూజ మాట్లాడుతూ, మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు కొనసాగిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామ పెద్దలుగా తమవంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. పదవ తరగతిలో ప్రతిభ సాధించిన విద్యార్థులుపోతురాజుల శ్రీవిద్య, కంపెల అనూష, కంపెల కావ్య, పెద్ద బోయిన పల్లవి లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## చికాగో పోరాటస్ఫూర్తితో మేడే వేడుకలు

- **ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్**



**టేకులపల్లి,మే01,ప్రజాజ్యోతి:** చికాగో నగరంలో 140 ఏండ్ల కిందట 8 గంటల పని విధానం కోసం పోరాడి ప్రాణా లొదిలిన అమరులను స్మరిం చుకుంటూ.. భారతదేశంలో సామాన్య ప్రజలపై జరుగు తున్న దాడులను ప్రతిఘటిం చేందుకు కార్మికులను సంఘటిత పరిచి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ ఆధ్వర్యంలో టేకులపల్లి, బోడు,తుమ్మలచెలక, ముత్యాలంపాడు పలు గ్రామలలో మే డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి. నరసింహారావు, భూక్య హర్జ్ఞా మాట్లాడుతూ కార్మిక వర్గం తమ హక్కుల రక్షణ కోసం చట్టాల పరిరక్షణ కోసం సంఘటితమై పోరాడి సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడా బిచ్చు,ఈసం మహేష్,కత్తుల ఎర్రయ్య, అన్నాజీ, మెండు వినోదు,జక్కుల వెంకన్న, డేగటి క్రాంతి కుమార్,లాలయ్య, చింతా భద్రం,శోభన్,జంపన్న, బాబు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు




**ఆళ్ళపల్లి.మే1.ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండలంలో మే డే ఉత్సవాలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా పది చోట్ల జెండావిష్కరణలు చేయటం జరిగింది. మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య పాల్గొని మేడేని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.

అంతర్జాతీయ కార్మిక, శ్రామికుల హక్కుల దినం కార్మికుల నెత్తుటి రక్తంతో సాధించినటువంటి రోజు మేడే. రోజు 16 గంటలు పనిచేస్తున్నటువంటి నాటి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి ఎనిమిది గంటల పని కల్పించినటువంటి గొప్ప రోజు మేడే. ఈ పవిత్రమైన మే డే సందర్భంగా శ్రామిక కార్మిక కర్షక వర్గాలు మరింతగా పోరాడి మరిన్నిహక్కుల సాధించాలని వారు అన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు ఎనిమిది గంటల పని కోసం జరిగిన హేమార్కెట్ ఘటన పోలీస్ కాల్పులకు దారితీసింది దీని పునాదిగా శ్రమ దోపిడీ వ్యతిరేకంగా కార్మికులు చేసిన త్యాగానికి ఇది ప్రతీక నాడు పరిశ్రమలలో కార్మికుల రోజుకు 16నుంచి 18 గంటలు పని చేసేవారు దీని వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని కోసం 8 గంటల విశ్రాంతి కోసం జరిగిన పోరాటమే ఈ మేడే మేడే రోజున చికాగో నగరంలో నాటి పోలీస్ కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక అమరవీరుల త్యాగం వల్లనే ఈ రాజు ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అనేది సాధించడం జరిగింది. అమెరికా వ్యాప్తంగా సమ్మెలు జరిగాయి మే ఒకటి అమెరికా వ్యాప్తంగా సమ్మెలు జరిగాయి.పారిస్ లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశంలో చికాగో సమ్మెను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా మేడే రోజు అమరులైనటువంటి కార్మికుల అమరత్వానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులందరికీ ఏటా మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవాలని ప్యారిస్ లోని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రామిక కార్మిక వర్గం వైభవంగా ఘనంగా జెండాలు ఎగిరేసి జరుపుకుంటారు ఇది కార్మిక ఐక్యతకు వారి హక్కులను శ్రమను గౌరవించే రోజుగా ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఎర్రజెండాలు ప్రదర్శనలు చేసి ఎర్రజెండాలో తోరణాలు కట్టి ఎర్ర జెండా కార్మికుల పక్షాన శ్రామికుల పక్షాన ఉన్నందుకు గర్వంగా ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు ఒక పండుగ జరుపుకుంటారు ఈరోజు కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి మెరుగైన పని పరిస్థితి కల్పించే ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చినటువంటి సంఘటన నాడు చికాగోలో జరిగినటువంటి కార్మికులు గుర్తుగా ఈ మేడేని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవాలని ఈ మేడే కార్యక్రమంలో ప్రతి సంవత్సరం పాల్గొంటున్నాను ఈ సంవత్సరం కూడా పాల్గొనే అవకాశం వచ్చినందుకు గర్వపడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో కార్మిక వర్గం శ్రామిక వర్గం అంత ఐక్యమై ఏకమై ఈ వనరు సమానంగా రావాలని కోరుకుంటూ నేడే ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, ఎస్కే రహీం, ఆళ్లపల్లి మండల సీనియర్ నాయకులు డికొండ మల్లేష్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి సహదేవ్, మాజీ ఉప సర్పంచ్ మండల నాయకులు మలిపెద్ది లాజర్ తాళ్లపల్లి రమేష్ గొగ్గల రాజేందర్, కసనబోయిన నరేష్ రెడ్డి మల్ల సమ్మయ్య నరేడ్ల బిక్షం యేసు సురేందర్, అరే, రామకృష్ణ శ్రీరామ హరీష్ ఎల్లబోయిన నవీన్ కండే రాంబాబు గుంతోజు శివ సందీప్ బన్నీ కుంట స్వాగత్ జోగా మల్లేష్ నరసింహారావు పాయం సత్యం,వగలబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

- **మేడే సభలో సిపిఎం విమర్శలు**





**పాల్వంచ, మే 01, ప్రజాజ్యోతి:**పాల్వంచ పట్టణంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి కంటి నగర్, నవభారత్, పాత పాల్వంచ, బాపూజీ నగర్ ప్రాంతాల్లో జెండాలను ఆవిష్కరించారు. అల్లూరి సెంటర్‌లోని పార్టీ పట్టణ కార్యాలయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు.పార్టీ పట్టణ కార్యదర్శి పి. తులసీరామ్ అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఉత్పత్తి సాధనాలు పెట్టుబడిదారుల చేతుల్లో కేంద్రీకృతమవుతున్నాయని, ప్రభుత్వాలు వారికి అండగా నిలుస్తూ కార్మిక హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. 140 సంవత్సరాల క్రితం కార్మికులు పో రాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కు, భద్రత వంటి హక్కులు ప్రస్తుతం ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు.కొత్తగా ఎలాంటి హక్కులు కల్పించకుండా, ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా పని గంటలు పెంచి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. పాలకుల విధానాలు గత చీకటి రోజులను తలపిస్తున్నాయని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలంటే కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎం. జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యవర్గ సభ్యులు కే. సత్య, ఎస్.కే. నిరంజన్, సత్యవాణి, కమిటీ సభ్యులు బి. కాంతి, వి. రాములు, బి. మాధవి, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, బాస నారాయణ, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమాలు అవసరం

- **అన్నవరపు సత్యనారాయణ**



**పాల్వంచ, మే 01, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలంలో మే డే దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఎం ఆధ్వర్యంలో 140వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దంతెలబోర, గంగాదేవిగుప్ప, ఎర్రబోడుపాడు, చింతలపాడు, బంద్రిగొండ, ఎస్సీ కాలనీ, దేవాగుబ్బ, గూడెం నాగారం, రెడ్డిగూడెం, మొండికట్ట, ఉలవనూరు, లక్ష్మీదేపల్లి, కొత్తూరు, గంగమ్మ కాలనీ, పాలగూడెం తదితర 20 గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తోందని విమర్శించారు. మే డే స్ఫూర్తితో ఈ కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.చికాగోలో కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగా ఎనిమిది గంటల పని దినం సాధ్యమైందని గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కులు ప్రస్తుతం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పని గంటలను పెంచే విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు.కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మళ్లీ శక్తివంతమైన ప్రజా ఉద్యమాలు అవసరమని, కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, మండల నాయకులు శంకరన్నలు పాల్గొని మాట్లాడారు. మండల కార్యదర్శి పాకాల వెంకట్రావు, కోండ్రు ప్రసాద్, జనబోయిన నాగభూషణం, కంటే శ్రీను, తంబళ్ల శ్రీను, సర్పా నాగేంద్రరావు, వెంకన్న, తట్టుకోల మల్లికార్జున్, ఎస్.కె. మౌలాలి, జొన్నబోయిన నాగేశ్వరరావు, కాకా బాబు, కొండబోయిన సత్యనారాయణ, రావిచెట్టు రాంబాబు, నాగిరెడ్డి, బద్దం దేవభద్రయ్య, మడవి సురేష్, వీరేశు, వజ్జా వెంకన్న, రాజు, పాయం నరసింహారావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని తెలంగాణ ప్రజల ఆకాంక్ష

- కాంగ్రెస్ హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- దుమ్ముగూడెం బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్ష ప్రజల్లో బలపడుతోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో నిర్వహించిన దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాల బీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజల అంచనాలను అందుకోలేకపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ దందాలు, అక్రమ మైనింగ్ పెరిగిపోయాయని, పేదల ఇళ్ల కూల్చివేతలు ఆందోళన కలిగిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలను చైతన్య పరచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, సాగి వాసురాజు, రేసు లక్ష్మీ, ప్రబోధ్ కుమార్, కణితి రాముడు, జానీ పాషా, దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్, అకోజు సునీల్, రేపాక పూర్ణచంద్రరావు, అపకా వీర్రాజు, రావులపల్లి పృథ్వీ, లంక శివ, జోగా బుజ్జి, కొత్త మల్లేశ్వరరావు, వాగి కృష్ణ, తునికి కామేష్, వాగి ఖాదర్ బాబు, మడకం జోగయ్య, గుండి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు

- కార్మికుని రక్తంతో ఎరుపెక్కిన జెండానే ఎర్రజెండా
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి



**మణుగూరు, మే 01, (ప్రజాజ్యోతి):** 141వ మే డే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల, పట్టణ పరిధిలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామ గ్రామాన బస్తీలలో, శాఖలలో, కార్మిక వాడల్లో సుమారు 50 మే డే జెండాలను ఎగురవేశారు. ముందుగా బొగ్గు ముఠా రజబ్ అలీ కార్యాలయం ఎదుట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మే డే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో ఆనాడు కార్మికులను 16 గంటలు పని చేయించడమే కాకుండా వెట్టి చాకిరి చేయించేవారు. 16 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలనే డిమాండ్ తో చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు నిరసన, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అప్పుడు జరిగినటువంటి కాల్పులలో భాగంగా అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చిందించిన రక్తంతో ఆనాడు అంతర్జాతీయంగా కార్మికులకు మద్దతుగా ఆందోళనలు కొనసాగాయన్నారు. వారి రక్తతర్పణతో ప్రభుత్వం దిగివచ్చి మే ఒకటవ తేదీని కార్మిక దినంగా లేబర్ డే గా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసిన రోజుగా మే డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. నాటి నుండి కార్మికుల త్యాగంతో మే డే జరుపుకుంటున్నామని, నేడు 141వ మే డే జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ 141 సంవత్సరాలలో కార్మికులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు కొనసాగించి కార్మిక సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకున్నారని పేర్కొన్నారు. వీటిని కావాలని ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం అణిచివేయాలనే ధోరణితో 44 చట్టాలను రద్దుచేసి, నాలుగు బార్కోడ్లుగా తయారు చేయాలని సంకల్పించిందని తెలిపారు. దీనిని కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు.ఆటో యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మే డే జెండాను మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి ఎగరవేశారు. గుమస్తాల సంఘం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ మే డే జెండాను ఎగరవేశారు.సిపిఐ కార్యాలయం మీద మే డే జెండాను మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ఎగరవేసారు. సమితి సింగారం పంచాయతీ పరిధిలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ఎగరవేయగా పాత పోలీస్ కాలనీలో ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మే డే జెండాను ఎగరవేశారు. ఈ మే డే జెండా కార్యక్రమాలలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, సొందే కుటుంబరావు, సిపిఐ సీనియర్ నాయకులు రుద్ర నాగరాజు, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్,, పట్టణ సహాయ కార్యదర్శి తోటరమేష్, చింతల దశరథం, కొత్తపల్లి సీతారాములు, ఎస్వి. నాయుడు, కన్నెబోయిన ప్రసాద్, గుమస్తా సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి రఘువరన్, భీమరాజు కృష్ణ, బొగ్గు ముఠా సంఘం కార్యదర్శి యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎంఏ.రాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి బోలగాని సమ్మక్క, కోడిమెల సుజాత, ఎస్డి ఉమర్, బోసెట్టి సంపత్, పడిదల పగడయ్య, నోముల రవి, రామారావు, యనమల సుధాకర్, సదానందం ,మంద కోటి, చల్ల కాంతారావు, మండల రమేష్, రుణావత్ మంగమ్మ ,అలివేలు, రామకోటి కనతాల కోటయ్య, మామిడిపల్లి శీను నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో భరతనాట్యం ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం

**భద్రాచలం టౌన్, మే 1, ప్రజా జ్యోతి:** సంస్కృతి, సంప్రదాయల మేళవింపు శాస్త్రీయ నృత్యం అని, పిల్లలు విదేశీ మోజులో పడకుండా భరతనాట్యం, కూచిపూడి లాంటి శాస్త్రీయ నృత్యం నేర్చుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు పాకాల దుర్గా ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో లయన్స్, రోటరీ, వాసవి క్లబ్స్, ఐ ఎం ఏ ప్రముఖ సంఘ సేవకులు దుర్గా ప్రసాద్, భద్రాద్రి కామహారాజ్, శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరత నాట్యం, కూచిపూడి ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. శ్రీరామ నృత్యాలయం గురువుణి భాగ్యశ్రీ,సాయి శిక్షణ ఇవ్వగా 80 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. 40 రోజులు సాగే ఈ శిక్షణను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.



## ఎరగడి పడి కాలిపోయిన పంటను పరిశీలించిన రైతుని ప్రభుత్వం ఆదుకోవాలి



**ఆళ్ళపల్లి.మే1.ప్రజాజ్యోతి** ఆళ్ళపల్లి మండల కేంద్రం లో పిడుగుపాటు ఎరగడి పడటంతో పూర్తిగా దగ్ధమైన మొక్కజొన్న చేను. బీఆర్ఎస్ నేత.రైతు ఎస్కే బాబా. నష్టపరిహారం చెల్లించి, దెబ్బతిన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని వ్యక్తపరిచారు ప్రకృతి ప్రకోపానికి ఒక రైతు ఆశలు బుగ్గిపాలయ్యాయి. రైతు ఎస్కే బాబా కు చెందిన మొక్కజొన్న చేనుపై అకస్మాత్తుగా పిడుగుపాటుకు ఎరగడి పడటంతో, చేతికి వచ్చే దశలో ఉన్న పంట పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో పంట మొత్తం నల్లగా మాడిపోయి, రైతుకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది.అప్పులు చేసి, ఎంతో కష్టపడి సాగు చేసిన పంట కళ్లముందే కాలిపోవడంతో బాధితుడు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా ప్రకృతి వైపరీత్యానికి గురికావడం కోలుకోలేని దెబ్బని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి కూడా తిరిగిరాని స్థితిలో ఉన్నాను. ప్రభుత్వం తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలి. కాలిపోయిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేసి, తగిన నష్టపరిహారం అందించి నన్ను ఆదుకోవాలి.ఎస్కే బాబా,ప్రభుత్వ అధికారులు స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని స్థానిక రైతులు కూడా కోరుతున్నారు.

## కార్మిక లోకం కదం తొక్కిన రోజు "మేడే"

- పోరాటం ద్వారా హక్కులు దక్కుతాయని చాటిన రోజు "మేడే"
- రక్తాన్ని చిందించి 8"గంటల పని హక్కును సాదించుకున్న రోజు మేడే
- చికాగొ అమరవీరుల త్యాగాలం ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ జీవితం
- ఘనంగా కెఓసిలో ఎఐటియుసి మే డే ఉత్సవాలు

**టేకులపల్లి,మే01,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం కోయగూడెం ఓసిలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ అధ్యర్యంలో శుక్రవారం ఘనంగా 140వ మేడే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు పాల్గొన్ని,ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం అనేక త్యాగాలతో కూడిన పోరాటాల వలన హక్కులు సాధించుకోవడం జరిగింది ఆయన అన్నారు.చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని విధానం కోసం సాగించిన సమరసిర పోరాటం,శాంతియుతంగా కొనసాగుతున్న కార్మిక ప్రదర్శనపై ఖాకీలు అత్యంత దారుణంగా కాల్పులు జరిపి 9 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్న సంఘటన ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం రోడ్లపై కొచ్చి పెద్ద ఎత్తున నిరసనను ప్రదర్శనలు కొనసాగించారు అని తెలిపారు. తప్పని పరిస్థితిలో కార్మికుల డిమాండ్కు ఆమోదం తెలిపే పరిస్థితికి పాలకవర్గాలు నెట్టబడ్డారు అని ఆయన అన్నారు.ప్రస్తుత బీజేపీ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వల్ల కార్మికుల నోర్లు కొడుతున్నారు అని ఆయన ఆరోపించారు.కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను హరించే విధంగా ఈ కోడ్ లు ఉన్నాయి అని ఆయన ఆరోపించారు.8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానాన్ని తీసుకోని రావడం వల్ల అన్యాయం జరుగుతుంది అని ఆయన అన్నారు.100 మంది కార్మికులు ఉంటేనే సంఘం పెట్టుకునే హక్కు వంటి కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చారు అని ఆయన ఆరోపించారు. కార్మికుల శ్రమను మరింత దోచుకోవ డానికి యాజమా న్యాలకు లైసెన్సులు ఇవ్వడమే అని తెలిపారు.ఐక్య ఉద్యమాల ద్వారా కార్మిక వర్గం మెరుగైన అవకాశాలు హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడమే ఏకైక పరిష్కారమని అన్నారు. ఈ కార్యక్రమంలో సామల శ్రీనివాస్,బండి సీతారాము లు,తుమ్మ రాజేశ్వరరావు, నునే శ్రీనివాస్,శారద,వేంకట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

